

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# నేడు కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకలు

**-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి**

**-అన్ని సిద్ధం చేసిన అధికార యంత్రాంగం**



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లను సిద్ధం చేసిన అధికార యంత్రాంగం



మేడ్చల్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 25, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ నూతన భవన సముదాయ ప్రాంగణంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగ నిర్వహించటానికి జిల్లా అధికార యంత్రాగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట మండల పరిధిలో ఉన్న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నూతన భవనం ముందుగల ప్రాంగణం (పేరెడ్ గ్రౌండ్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించటానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 9.30గంటలకు జిల్లా కలెక్టర్ హరీశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. 9.35గంటలకు పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించనున్నారు. ఆ తరువాత 9.50గంటలకు గణతంత్ర దినోత్సవ సందేశం, 10.20గంటలకు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు, 10.50గంటలకు అవార్డుల ప్రధానోత్సవం జరుగనుంది. 11.20గంటలకు వందన సమర్పణ కార్యక్రమంతో వేడుకలు ముగియనున్నాయి. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, మహిళలు, విద్యార్థులు, పలువురు పాల్గొననున్నారు.

**..ఏర్పాట్లను పరిశీలించిన..జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు గల గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించటానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ ముందు గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డిఆర్ఓ లింగ్యానాయక్‌తో పాటు జిల్లా అధికారులతో ఏర్పాట్లపై తెలుసుకుని ఆయన పలు సూచనలు, సలహాలు వారికి ఇవ్వటం జరిగింది. దీనిలో జిల్లా డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్‌అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తి, జిల్లా ఉద్యానవన అధికారి నీరజాగాంధీ, డిఎస్ఓ తనుజా, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటన

**కొడంగల్, జనవరి 25ప్రభాతవార్త :** టీపీసీసీ అద్యక్షులు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి గురువారం నుంచి రెండు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు పీసీసీ సభ్యులు ఎండీ. యుసుఫ్, మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్‌లు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... గురువారం 12గంటలకు బొంరాస్‌పేట్ మండలంలోని మదనపల్లిలో హాత్ సే హాత్ జోడో ప్రారంభంతో పాటు మండల నాయకులతో సమావేశంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. అనంతరం 3గంటలకు దుద్యాల మండల నాయకులతో సమావేశంలో పాల్గొనడం జరుగుతుందన్నా రు. అనంతరం 4గంటలకు కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం తన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో సమావేశంలో పాల్గొనడం జరుగుతుంద`న్నారు. అలాగే శుక్రవారం మద్దూర్, కొత్తపల్లి, గుండుమాల్, కోస్గీ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఇందుకుగాను నియోజక వర్గంలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార ్యకర్తలు, అభిమానులు, పిలు పునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడంగల్ న యూ ్యం, సోమశేఖర్, అనంద్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, ఆసీఫ్‌ఖాన్, దాము తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటర్ నమోదు చేసుకోవాలి

**-కలెక్టర్ నిఖిల**

**-కల్టెరేట్‌లో ఓటర్ దినోత్సవంపై సమావేశం**







**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో 17 సంవత్సరాలు నిండిన యువత ముందస్తుగా ఫామ్ 6 ద్వారా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిఖిల పేర్కొన్నారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీతో పాటు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం ఇప్పుడు ప్రతి ఏడాదికి నాలుగు సార్లు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకొని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నట్లయితే మన నియోజకవరానగన్ని, జిల్లాను రాష్ట్రాన్ని చక్కగా అభివృద్ధి పరచుకోగలుగుతామన్నారు. ఓటు హక్కు వినియోగం కోసం వికలాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు వీల్ చైర్స్ అందజేయనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఎన్నికల సమయంలో 30 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని ఈసారి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వనియోగింకునేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారు. ఓటరుగా నమోదుకు సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి బిఎల్ఓలకు సంప్రదించి ఓటరు నమోదుకు ఫామ్6తో పాటు ఫామ్ 6 బి ద్వారా ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి సందేశాన్ని వీడియో ద్వారా ప్రదర్శించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రూపొందించిన పాటను వినిపించి అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా ప్రతి ఎన్నికలలో అత్యధిక సార్లు తన ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లాకు చెందిన 95 సంవత్సరాల సీనియర్ సిటిజన్ జి. భూమయ్యకు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశా, కళాశాల విద్యార్థులు, ఉద్యోగులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, స్వీప్ మోడల్ ఆఫీసర్ కోటాజీ, డిఆర్‌డిఓ కృష్ణన్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంతరావు, వికారాబాద్ ఆర్‌డిఓ విజయ కుమారి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకర్ నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ప్రభుత్వ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**-జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**

**-సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 25, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా సిపిఐ నాయకులు, సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం), రైతుసంఘం నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుసంఘాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, జిల్లా కార్యదర్శి ఎస్.వెంకట్‌రెడ్డి, టిడిపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎ.కిరణ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలు సంయుక్తంగ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగ డిజి సాయిలుగౌడ్, సిహెచ్ దశరథ, నర్సింహ్మా, వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ సరిహద్దు సింధు ప్రాంతంలో గత రెండేళ్ల క్రితం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. అదే విధంగ మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పి రాత పూర్వకంగ ఇప్పటి వరకు అమలు చేయటం లేదని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని చెప్పటం కాదు ఆచరణలో చూపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో రూపంలో చట్టాలను అమలు చేయటానికి పూనుకుంటుందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వనయవసాయ బావులకు మోరట్లకు విద్యుత్ మీటర్లు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు విమర్శించారు. రైతులను ఆర్థికంగ ఇబ్బందులకు గురిచేయటం ఎంత వరకు సబబు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలను చేస్తామన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతుధర నిర్ణయించే చట్టం చేయాలన్నారు. ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని సమగ్ర చట్టం తయారు చేయాలన్నారు. 60ఏళ్లు దాటిన రైతులకు వ్యవసాయ కూలీలకు 5వేల రూపాయల పింఛను ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు 600రూపాయలు కూలీ ఇవ్వాలని, ఏడాదిలో 200రోజుల పాటు అమలు చేయాలన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో డిఆర్ఓ లింగ్యానాయక్‌కు వినతిపత్రాన్ని నాయకులు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ, రైతు సంఘాల నాయకులు వి.వెంకటాచారి, తిరుపతి, డి.జంగయ్య, డి.భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఇర్రి నర్సింహ్మారెడ్డి, ఐలయ్య, కనకయ్య, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన సిపిఐ నాయకులు, సంయుక్త కిసాన్ మోర్చ రైతుసంఘం నాయకులు, పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సిహెచ్ దశరథ, పలువురు నాయకులు

## ఆ అధికారిని ఏసిబికి పట్టిస్తానంటున్న కౌన్సిలర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ఆయనో ఉన్నతాధికారి వికారాబాద్ జిల్లాలో సుమారు రెండున్నరేళ్లుగా పని చేస్తున్నారు. పనిలో పనిగా కొంతమంది ప్రజాప్రతినిధులతో స్నేహం పెంచుకున్నారు. ఆ స్నేహం కాస్త ముదిరి లావాదేవీల వరకు వెళ్లింది. ఓ పార్టీ కౌన్సిలర్ అధికార పార్టీకి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులతో కలిసి ఓ ల్యాండ్ డీలింగ్‌కు దిగారు. తాండూరు మండలం గోనూర్‌లో వివాస్పద భూమి పట్టాల కోసం భారీగా డబ్బులు చేతులు మార్చుకున్నారు. అయితే అసలు కథ అక్కడే మొదలైంది. ఈ భూమి పట్టాలు ప్రభుత్వం నుంచి సాఫీగా వచ్చాయని, తాము ఇచ్చిన డబ్బులు వాపస్ ఇవ్వాలని సదరు అధికారిపై ఒత్తిడి పెంచారు. రెండు నెలలుగా అధికారి చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది. పైగా తాను చిల్లి గవ్వ కూడా తీసుకోలేదని కావాలనే తనపై బురద జల్లుతున్నారని అధికారి ఎదురు తిరిగారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సదరు అధికారి కౌన్సిలర్ మధ్య బాహాటంగా వాగ్వాదం జరిగింది. దాంతో ఆగ్రహం చెందిన కౌన్సిలర్ నిన్ను ఏసిబికి పట్టిస్తా నువ్ ఎక్కడెక్కడ డబ్బులు తిన్నావో చిట్టా విప్పుతా అంటూ హెచ్చరించారు. నువ్ ఏమన చేసుకో ..నేనైతే డబ్బులు ముట్టలేదు. దేనికైనా సిద్ధం అంటూ అధికారి కూడా జవాబు ఇచ్చారని తాండూరులో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఇంతకి డబ్బులు చేతులు మారాయా లేదా త్వరలో తేలిపోతుంది.

## డయాలసిస్ కేంద్రం ఆర్ఓ ప్లాంట్‌కు స్థల పరిశీలన



ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రం భవనంపై స్థలాన్ని పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ కోట్యానాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌కు డయాలసిస్ కేంద్రం మంజూరు కావడంతో వైద్యులు, ప్రజాప్రతినిధులు బుధవారం స్థల పరిశీలన చేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగుల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఘట్‌కేసర్‌లోని జిల్లా ఆసుపత్రి (సిహెచ్‌సీ)కి నూతనంగా డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు డయాలసిస్ కాంట్రాక్ట్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్‌ఖాధర్ ఆసుపత్రిలో స్థల పరిశీలనకు రాగా మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి చూసి కేంద్రం ఏర్పాటుపై చర్చించారు. ఆసుపత్రి సముదాయంలో కిడ్నీ రోగులకు డయాలసిస్ నిర్వహించడానికి గది అందుబాటులో ఉండగా అవసరమైన ఆర్ఓ ప్లాంట్‌ను భవనంపైన ఏర్పాటు చేయడానికి సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఘట్‌కేసర్‌కు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయడం పట్ల మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు అబ్బగోని మీనాగౌడ్, కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, కీసరగుట్ట ట్రస్టుబోర్డు డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బర్ల హరిశంకర్, కందకట్ల మాధవరెడ్డి, పల్లె విజయ్‌గౌడ్, ఎండి. సిరాజ్, సిబ్బంది ఉన్నారు.

## చందన్‌వెల్లి భూనిర్వాసితులకు అండగా నిలవాలి

**షాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :**

ఈనెల27న హైతాబాద్, చందన్‌వెళ్లి భూనిర్వాసితులు చేపడుతున్న అమ రణ నిరహార దీక్షకు మద్దతుగా రావాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రాం, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనేయులు మాట్లాడుతూ....గత 179రోజులుగా చందన్‌వెళ్లి భూనిర్వాసితులు రిలే నిరహార దీక్షలు చేస్తున్న ఏ ఒక్క అధికారికిగానీ, నాయకులు గానీ స్పందించడం లేదన్నారు. రైతు ప్రభుత ్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం చందన్‌వెళ్లి భూనిర్వాసితుల గోడు పట్టదా అని తెలిపారు. జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు ఎన్ని సార్లు వెళ్లి విన్నవించిన ఫలితం లేదన్నారు. అందుకు ఈనెల 27న చేపడు తున్న నిరహార దీక్షకు భూబాధితులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు అనంతం తదితరులు ఉన్నారు.



ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందజేస్తున్న చందన్‌వెళ్లి భూనిర్వాసితులు

## ఆర్బాటాలు గొప్ప... అభివృద్ధి శూన్యం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్**



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 25,(ప్రభాతవార్త):**

బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆర్భాటాలు చాల గొప్పగ చెబుతారు కాని అభివృద్ధి మాత్రం శూన్యంగ ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ ఇటు రాష్ట్రంలో అటు దేశంలో రెండు పార్టీలు మాయ మాటలు చెప్పి కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికి ఎవ్వరు పట్టించుకోవడం లేదని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తానని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అని నూతన మండ లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం నేటికి స్వంత భవనాలు నిర్మించలేక పోయిందని అన్నారు. మండలాల్లో సరైన సౌకర్యాలు లేక అధికారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దేశ చరిత్రలో ఎవ్వరు చేయని పాద యాత్ర రాహుల్ గాంధీ చేశారని అన్నారు. ఫిబ్రవరి 6వ తేది నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రెవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 26జనవరి గురువారం అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యమ్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేం ద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనా రాయణరెడ్డి, అంజనేయులు, వెంకట నర్సింహారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అంజి, భాస్కర్, రాంరెడ్డి, సలీం, గోబ్ర్యానాయక్, అశోక్, మోహన్, నరేందర్ త దితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు పరీక్షలు

**యాచారం, జనవరి 25 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు పథకం కొనసాగుతుంది. బుధవారం మండలంలోని యాచారం మండల కేంద్రంలో 91 మంది పురుషులు, 59 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 14 మందికి క్యాటరాక్టు కళ్లద్దాలు, 20 మంది రీడింగ్ కళ్లద్దాలు, మరో 43 మందికి కళ్లద్దాలు పంపిణీ చేసేందుకు అధికారులు నిర్ధారించారు. అదే విధంగా చింతిల్ల గ్రామంలో 108 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.





కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది

# తాండూరు మున్సిపల్ కార్యాలయంలో హైడ్రామా

- ఉత్కంఠభరితంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- ఎజెండాలోని 41 అంశాలలలో 35 ఆమోదం
- మరో 6అంశాలను వ్యతిరేకించిన మెజార్టీ కౌన్సిలర్లు
- అధికార పార్టీలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వర్గీయుల ఆదిపత్య పోరు
- పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే వర్గీయులు
- సమావేశంపై వివరాలను అధికారికంగా వెల్లడించని వైనం
- చెరోదారిన వెళ్లిపోయిన ఆర్డీఓ, చైర్‌పర్సన్



**తాండూరు, జనవరి 25, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాయంలో మరోసారి హైడ్రామా నెలకొంది. బుధవారం మున్సిపల్ కార్యాయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశం ఉత్కంఠబరితంగా సాగింది. ఎజెండాలోని 41 అంశాలలో 35 అంశాలకు ఆమోదం తెలుపగా, మరో 6అంశాలను మెజార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించారు. మళ్లీ అధికార పార్టీలోని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వర్గీయుల మధ్య ఆదిపత్య పోరు బయటపెట్టారు. ఎమ్మెల్యే వర్గీయులు తమకు అనుకూలంగా లేని ఎజెండా అంశాలను వ్యతిరేకించి పంతం నెగ్గించుకున్నారు. మరోవైపు తమ అధిపత్యాన్ని చూపించుకునేందకు ఎమ్మెల్సీ వర్గానికి చెందిన చైర్‌పర్సన్ ఎజెండాలోని అన్ని అంశాలను పూర్తిస్థాయిలో ఆమోదించుకునేందకు ప్రతి పక్ష బీజేపీ కౌన్సిలర్లకు గాలం విసరగా బెడిసి కొట్టింది. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కౌన్సిల్ సమావేశంలో ఉత్కంఠబరితంగా కొనసాగింది. అయితే, సమావేశం అనంతరం వివరాలు వెల్లడించేందకు ఇంచార్జ్ కమిషనర్, ఆర్డీఓ అశోక్‌కుమార్, చైర్‌పర్సన్ స్వప్న నిరాకరించారు. మున్సిపల్ కార్యాలయం నుండి వివరాలు వెల్లడించకుండానే చెరోదారిన వెళ్లిపోయారు. అయితే, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయంలో భారీ బడ్జెట్ అంచనాలతో ప్రవేశపెట్టిన కౌన్సిల్ ఎజెండా అట్టర్‌ప్లాప్ అయ్యిందంటూ ఎద్దేవా చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పట్టణాభివృద్ధి కోసం నిధుల కేటాయింపులో ఎమ్మెల్సీ వర్గం, ఎమ్మెల్యే వర్గం అంటూ వివక్ష చూపించారని ఆరోపించారు. మరోవైపు కౌన్సిల్ సమావేశాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాయంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కౌన్సిల్ సమావేశం ముగిసే వరకు ఎవరిని కార్యాలయం లోకి అనుమతించలేదు.

# మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే : మంత్రి మల్లారెడ్డి

**-డబిల్‌పూర్, రాయిలాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**మేడ్చల్, జనవరి 25. ప్రభాతవార్త :**

రాష్ట్రంలో మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్‌లో రూ. 3.18 లక్షల నిధులతో చేపడుతున్న బీటీ రోడ్లకు, మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో రూ.64 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డుకు మంత్రిబుధవారం శంఖుస్థాపన చేశారు. మారుమూల గ్రామాలను బీటీ రోడ్లతో పాటు డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులను విస్తతంగా చేపడుతూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్నది సీఎం కేసీఆర్ అని అన్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లో ప్రజలు ఊహించని పనులను చేస్తున్నామని, మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడకూడ గతుకుల రోడ్లు లేవని, ప్రతినిధ్యం ఎదో చోటు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు జరుపుకోవడం శోచనీయం అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రాయిలాపూర్ నుండి పక్క మండలానికి వెళ్లే రోడ్డు పనులకు శంఖుస్థాపనం చేయడం అభినందనీయమన్నారు. అదే విదంగా డబిల్‌పూర్=లింగాపూర్ రోడ్డు వెడల్పు పనులు చేయడం కూడ అభినందనీయమని, ఈ రోడ్డు వెడల్పు కావడంతో ప్రజల సమస్య తీరనుందని అన్నారు. ఎక్కడ సమస్యలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్దిని చేస్తూ అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న కేసీఆర్ దేశంలోనె నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఇరు గ్రామాల సర్పంచ్‌లు గీతభాగ్యరెడ్డి, నర్మదా గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, రాయిలాపూర్ ఎంపిటిసి అనూప శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ శివలక్ష్మీ, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్‌యాదవ్, నాయకులు అంతిరెడ్డి, రాజమల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాయిలాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## విద్యార్థులు జాతీయ సేవాభావం కల్గిఉండాలి



వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** విద్యార్థులు వివేకానందున్ని ఆదర్శంగా తీసుకొని జీవితంతో ముందుకు సాగాలని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని నారాయణగార్డెన్స్‌లో బుధవారం జరిగిని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణ తప్పక అవసరమని, చెడు వ్యసనాలకులోనుకాకుడదని ఆయన సూచించారు. శ్రద్ధగా చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిని కళాశాల చైర్మన్ వెంకటేశ్వర్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవం..ప్రతిజ్ఞ



తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ ప్రతిజ్ఞ జరిగిన దృశ్యం, పాల్గొన్న చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్, అధికారులు, సిబ్బంది

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్ జైతురామ్‌నాయక్, అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అర్హులైన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్ జైతురామ్‌నాయక్, అధికారులు, సిబ్బంది, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామంలో అభివృద్ధిపనులను పూర్తి చేయాలి

### -మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



చిన్నచెరువు వైకుంఠధామంలో పనులను పరిశీలిస్తున్న కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, అధికారులు

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 17వ వార్డులోని చిన్నచెరువు వైకుంఠధామాన్ని బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. వైకుంఠధామంలో చేపట్టనున్న వివిధ నిర్మాణ పనులపై చర్చించిన మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అధికారులతో కలిసి స్థలాన్ని చూసి పనులను నాణ్యతతో చేపట్టాలని వారు కాంట్రాక్టర్ వెంకటేశ్‌కు సూచించారు. ప్రజారోగ్య విభాగం ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఏఇ నరేశ్‌కుమార్‌లు పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ 1వ వార్డు పరిధిలోని కొండాపూర్‌లో వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కు కేటాయించిన సర్వేనంబర్ 229లోని ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించారు. మార్కెట్ సముదాయం నిర్మాణానికి అవసరమైన పనులపై అధికారులు చర్చించారు. కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బేతాల నర్సింగ్‌రావు, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కందకట్ల మాధవరెడ్డి, బర్ల హరిశంకర్, పల్లె విజయ్‌గౌడ్, ఎండి.సిరాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి



ఏయూలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త మల్లేశ, పీఓలు, వాలీ ంటర్లు

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్-1 ప్రోగ్రామ్ అధికారి పి.నవీన్ మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమీషన్ ఇచ్చిన పిలుపు మేరకు 'నత్తింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్' అనే నినాదంతో ముందుకు సాగాలని ఎన్నిక సమయంలో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు ఎస్‌కె. నాయబ్‌రసూల్, మధుకర్ పటేల్, వాలీంటర్లు అఖిల, సల్మా, సింధు, శివ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని రాజగోపాల్‌పేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పాలమాకులలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహించిన అటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అధిక మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అనుకూలమైన సేవలు అందిస్తుంది

నాగారం జనవరి25, ప్రభాతవార్త: సరికొత్త విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్‌తో తన 13వ గమ్యస్థానంగా హైదరాబాద్ నుంచి సేవలను ప్రారంభించి తెలంగాణ రాష్ట్రంలోకి తన రాకను ప్రకటించింది. ఈ విమానయాన సంస్థ హైదరాబాద్ ,బెంగళూరు, హైదరాబాద్, గోవా మధ్య 25 భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11 : 25 నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కానుంది. ఫిబ్రవరి 15 నుంచి రెండు అదనపు విమానాలు హైదరాబాద్, బెంగళూరు మధ్య అందుబాటులోకి రానుండగా హైదరాబాద్ నుండి రోజువారీగా ప్రయాణించే విమానాల సంఖ్య నాలుగుకు చేరనుంది. అందరూ ఇష్టపడే ఏవియేషన్ ట్రాన్సిట్ హబ్‌గా హైదరాబాద్ పలవురు ప్రయాణికులకు అనుకూలమైన సేవలు అందిస్తోంది.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరు ఓటర్‌గా పేరు నమోదు చేయించుకోవాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ నమోదు దినోత్సవం పురస్కరించుకుని 80 సంవత్సరాలు నిండిన వృద్ధులను తహశీల్దార్ ఎండి సలీం, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపిడిఓ భాస్కర శర్మలు కలసి సన్మానించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటర్ గుర్తింపు కార్డులను అందించారు. ప్రతిఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం డాకయ్య, డిప్యూటి తహశీల్దార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**చిట్టాపూర్ గ్రామంలో ప్రతిజ్ఞ**

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడి టీచర్లు జ్యోతి, జయమ్మ, వైద్యాధికారిని తేజశ్విని, ఎంపిడిఓ భాస్కర శర్మ, ఎపిఎం డాకయ్య, సిఏలు బాల్ లింగవ్వ, రుక్మిణిలు కలసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఎలక్షన్ ఓటు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

**మిరుదొడ్డిలో...**

**మిరుదొడ్డి, జనవరి 25, ప్రభాతవార్త :**

జాతీయ ఓటరు హక్కు దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ చేయించి సీనియర్ సిటిజనులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తహశీల్దార్ ఉదయశ్రీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ఎంతో శక్తివంతమైన ఆయుధమన్నారు. 18 యేండ్లు నిండిని ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండడంతో పాటు ఓటును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, అర్ఐ వీరేశం, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందిస్తున్న బొమ్మల యాదగిరి

## కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెద్దాం

### డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** జిల్లాలో డీసీసీ ఎస్సీ సెల్ విభాగాన్ని పటిష్టం చేయడంతోపాటు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని డీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా చీలపూర్ గ్రామానికి చెందిన కొంకటి రాములును నియమిస్తూ బుధవారం నియామకంపత్రాన్ని జిల్లాకేంద్రంలో అందజేసి మాటాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, దేశంలో బిజెపి ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్దంగాఉన్నారని తెలిపారు. ప్రజాసమస్యలపై డీసీసీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని అన్ని వర్గాలకు సమా న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన పార్టీ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ, బొమ్మల యాదగిరి, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంకాలి ప్రవీణ్, శానగొండ శరత్, అజ్జు యాదవ్, బండిపల్లి రాజు, బొనగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డులో ప్రారంభమైన కంటి వెలుగు

**గజ్వేల్, జనవరి 25 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రాజిరెడ్డిపల్లిలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ ఎస్.విద్యాధర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. చూపు సరిగ్గా కనిపించకపోయినా కంటి సమస్యలు ఏమైనా ఉన్నా కంటి వెలుగు శిబిరానికి వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత వారం రోజులుగా మున్సిపల్‌లో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ



జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో భూమిపూజచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలకు సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని వర్గల్ జెడ్పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండలం గౌరారం గ్రామంలో జెడ్‌పిహెచ్‌ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అదనపు తరగతి గదులు నిర్మించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు రూ.79.56 లక్షలు, ఎంపిపిఎస్ పాఠశాలకు రూ.58.54 లక్షలు నిధులు మంజూరు చేయగా ఈజిఎస్ కింద జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు కిచెన్ షెడ్, టాయిలెట్స్, కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి రూ.10.80 లక్షలు, ఎంపిపిఎస్ పాఠశాలకు టాయిలెట్స్ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్కంటి సంతోష వెంకటేష్, గ్రామ సర్పంచ్ వినోదనర్సింహ్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, గ్రామ సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గిర్మాపూర్ సర్పంచ్ సత్తయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించేందుకే సాంస్కృతిక కార్యక్రమాలు

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త**

విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకే పాఠశాలలో సాంస్కృతిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సర్ సివి రామణ్ పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి అన్నారు. బుదవారం రోజున 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించేందుకు సాంస్కృతిక, వారసత్వ, కళాప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నట్లు సూచించారు.



సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం



ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవం

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో ఓటు హక్కు అనేది చాలా కీలకమని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాజనీతి శా స్త్ర విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పౌరులం దరికి కుల, మత వర్గ వివక్ష చూపకుండా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేశారని తెలిపారు. ప్రతి యేటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం 2011 నుంచి కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. 18 యేండ్లు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ప్రసాద్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ భవాని, డాక్టర్ సుజాత, ఐక్యూఎసి మధుసూదన్, డాక్టర్ శ్రీనివాస్, గోపాలసుదర్శన్, డాక్టర్ అయోధ్యరడ్డి, ఎస్.మహేందర్, పల్లవి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ హరిబాబు, గురుమూర్తి, ఎస్.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం

### -గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, జనవరి 25 (ప్రభాతవార్త):** అన్ని వర్గాల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన మామిడి సాయికుమార్‌కు రూ.30వేలు, సుజాతకు రూ.30వేలు, బెస్త రమేష్‌కు రూ.9వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వంగా బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు సిద్దోళ్ళ బాలయ్య, చాకలి శ్రీనివాస్, కొత్తపల్లి రామాగౌడ్, సిలివేరి నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేత

**సిద్దిపేట రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రమాద వశాత్తు మృతి చెందిన 108 అంబులెన్స్ పైలెట్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు ఈఎంఅర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం, జిల్లా కో-అర్డినేటర్ కుమారస్వామిలు అందజేశారు. ఈ మేరకు రెండో విడతగా రూ.5 లక్షల చెక్కును సంస్థ ప్రతినిధులు లింగాల శ్రీనివాస్ భార్య లింగాల శ్యామలకు అందజేశారు. కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి విరాళం

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని పందిల్ల శ్రీ మహాలింగాశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన అలుమల్ల అరుణ నారాయణరెడ్డిల కుమారుడు అలుమల్ల సబిత కిషన్‌రెడ్డి (ఎన్ఆర్ఐ)లు బుదవారం రోజున ఒక లక్ష నూట 16 రూపాయల భూరీ విరాళ చెక్కును గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన విరాళంతో దేవాలయ నిర్మాణాన్ని సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడికొండ గురువారెడ్డి, అలుమల్ల రాంరెడ్డి, రవిందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మల్లారెడ్డి, వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వసంత పంచమి మహోత్సవానికి

# ముస్తాబైన శ్రీ విద్యాసరస్వతీ క్షేత్రం

### -ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

**వర్గల్, జనవరి 25 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాసరస్వతీ శనైశ్చరాలయం వసంత పంచమి (శ్రీపంచమి) మహోత్సవానికి ముస్తాబైంది. విద్యుత్ దీపాలు, స్వాగత తోరణాలతో విద్యాసరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలను సైతం అందంగా అలంకరించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు రానుండగా వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. చదువుల తల్లి సన్నిధిలో చిన్నారులకు పెద్దసంఖ్యలో అక్షరాభ్యాసాలు సైతం జరుగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు...**

వసంత పంచమి(శ్రీపంచమి) సందర్భంగా గురువారం ఉదయం 4 గంటలకు విశేష పంచామృత అభిషేకములు, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు చిన్నారులకు అక్షరాభ్యాసములు, ఉదయం 7 గంటలకు శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారి పల్లకిసేవ, ఉదయం 9 గంటలకు భక్తులచే లక్ష పుష్పార్చన, 11 గంటలకు 56 రకాల మధుర పదార్థములతో చెప్పన్‌భోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దర్శనము, రాత్రి 7 గంటలకు ప్రదోషకాల శ్రీ చక్ర పూజ నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.



ముస్తాబుచేసిన విద్యాధరి క్షేత్రం(ఇన్‌సెట్‌లో విద్యాసరస్వతి అమ్మవారు)



కంటి పరీక్ష చేయించు కుంటున్న ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్

## ఆరోగ్య తెలంగాణే సిఎం కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్సీ

**దుబ్బాక, జనవరి 25, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. బుధవారం కంటి వెలుగు ప్రారంభోత్సవంలో దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో ఆయన కంటి పరీక్షలు చేయించుకోగా కంటిలో కాటరాక్ట్ ఉందని వైద్యులు గుర్తించి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటివెలుగు పేదలకు చాలా మేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు కంటి చూపు అందిస్తున్న సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి : ఎంపిపి

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:**

కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపిపి కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సర్పంచ్ పోతనక రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసంతో కలసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 10 రోజుల పాటు కంటివెలుగు శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కాగా గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పి సిఈఓ రమేష్, అంగన్‌వాడీ సిడిపిఓ చంద్రకళ పరిశీలించారు. =కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కరశర్మ, వైద్యాధికారులు డాక్టర్ తేజశ్విని, సయ్యద్ ముదస్సిర్, డిఈఓ శ్రవంతి, ఎఎన్ఎంలు ప్రమీల, సునిత, బుజ్జమ్మ, సరూప, నికిత, రమేష్, కిరణ్, అంగన్‌వాడి సూపర్ వైజర్ రాజేశ్వరి, టీచర్లు జయమ్మ, జ్యోతి, ఆశా వర్కర్లు ర్యాకం లావణ్య, పుష్ప, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

**'కంటి వెలుగు'ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్**

దుబ్బాక పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ ఎంగారి స్వప్నరాజిరెడ్డి ఆధ్వర్యంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని వార్డులోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం 10 రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



కంటి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని రెండవ వార్డులో కౌన్సిలర్ బోజు రమాదేవిరవీందర్ ఆధ్వర్యంలో కంటి వెలుగు సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటిపరీక్షలు చేయించుకుని సమస్యలు ఉన్నవారు ఉచితంగా మందులు, అద్దాలతో పాటు ఆపరేషన్లు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, బొల్లి శ్రీనివాస్, బోజు రవీందర్, కమిషనర్ సుంకె రాజమల్లయ్య, అధికారులు నాగరాజు, జాలిగం శంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**కంటి వెలుగుపై కౌన్సిలర్ ఇంటింటి ప్రచారం...**

కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ అన్నారు. బుధవారం రెండవ వార్డులో కంటివెలుగు గురించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత, టీచర్ జాల సరిత, రాజేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, సర్పంచ్ పాకాల కల్పనలు పాల్గొని మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉంటే వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లవ్వ సాయిలు, ఎల్లం శ్రీలత, శాంతబాలవ రేణుక, డాక్టర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్టులు, ఐడి కార్డుల పంపిణీ

**నంగునూర్, జనవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జక్కిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు బెల్టులు, ఐడి కార్డులు బుధవారం సర్పంచ్ వెంకటేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కనకరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**బెజ్జంకి, జనవరి 25, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టం అని చదవకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరుతోపాటు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం ఎల్లంపల్లి గ్రామంలో గల అదర్శ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు భవిష్యత్‌కు పదో తరగతి పునాది వంటిదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎఎంసి చైర్మన్ రాజయ్య, ఎంపిటిసి గుభిరే శారద, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ దమ్మని రాము, ఎంఈఓ పావని, ప్రధానోపాధ్యాయులు హార్జీత్ కౌర్, నాయకులు శేఖర్‌బాబు, శ్రీనివాస్, దీటి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ర్యాలీలో మాట్లాడుతున్న తహసీల్దారు విజయ్‌కుమార్



షాబాద్‌లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార సైదులుగౌడ్



జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 25,(ప్రభాతవార్త):** ఓటు హక్కు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు విజయ్‌కుమార్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్‌బాబు, సినియర్ అసిస్టెంట్ లక్ష్మయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, సర్పంచ్ వెంకటస్వామి, రాములు, అక్రమ్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధంలాంటిదని తహసీల్దార్ సైదులుగౌడ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజలు ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకుండా ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ప్రజాస్వామ్యనికి ఓటర్లు పునాది అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణహించేది ఓటర్లె అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లే కీలకమన్నారు. ప్రజలు ఓట్లుపై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పకుండా ఓటర్లుగా తమ పేర్లను తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రజలు అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, ఆర్ఐ విజయ్‌కుమార్, సర్వేయర్ మల్లేష్, వీఆర్ఏలు ఉన్నారు.

**కొత్తూర్ పురపాలిక కేంద్రంలో**

**కొత్తూర్, జనవరి 25, ప్రభాతవార్త :** ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంలో భాగంగా ప్రతియేటా జనవరి 25వ తేదిన దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తూర్ పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన భారీ ర్యాలీలో కొత్తూర్ పురపాలిక చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో మానవహారంగా ఏర్పడి ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నవభారత నిర్మాణంలో యువకులదే కీలకపాత్రని అటువంటి యువకులకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. కాబట్టి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకుని దేశం పట్ల తమ బాధ్యత నువ్వు సక్రమంగా నిర్వర్తించేందుకు ఈ రకమైనటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి దేశ భవిష్యత్తు గమానాన్ని అగ్రపతం వైపు పయనించేలా నిర్దేశించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, దాసరి నరసింహ, జోగు బాలరాజు, బండి శ్రావణ్, విజయ్‌సాగర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి : కౌన్సిలర్

**పైపులైన్ పనులు ప్రారంభించిన అన్నంరాజు సుమిత్ర సురేష్**



**నాగారం జనవరి25,ప్రభాతవార్త :**
మంచినీటి సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్ర సురేష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ.వారునడ సాయి శ్రీజ కాలనీలో నూతనంగా మంచినిటీ పైపులైన్ పనులను స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్ర సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ...వార్డులో మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామనాన్నరు. మంచినీటి సమస్య తొలగించడానికి సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డికి ,స్థానిక కౌన్సిలర్‌కు కాలనీవాసులు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మనోహన్ ,కాలనీ వాసులు,పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో జీవనోపాధి



టీకొట్టును ప్రారంభిస్తున్న సంఘ సేవకులు నాలపట్ల నరేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, జనవరి25, ప్రభాతవార్త:**
యువత స్వయం ఉపాధితో మెరుగైన జీవనోపాధి పొందవచ్చని నాలపట్ల నరేందర్‌రెడ్డి అన్నారు. మెరుగైన, నాణ్యవంతమైన సేవలందిస్తే తప్పకుండా ప్రజలు ఆదరిస్తారని ప్రజాధరణ పొందితే వ్యాపారాభివృద్ధి విజయవంతంగా కొనసాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన యువకుడు కసుపాకుల రవి ఉపాధి కోసం గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతుండగా, అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు నాలపట్ల నరేందర్‌రెడ్డిని ఆశ్రయించి టీకొట్టు విషయాన్ని ఆయన దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఆయన సహృదయంతో ముందుకు వచ్చి టీ కొట్టు బండి కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించారు. దీంతో యువకుడు ఆమనగల్లు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారి సమీపంలో టీ కొట్టు ప్రారంభానికి ఏర్పాట్లు చేసుకున్నాడు. బుధవారం నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి టీకొట్టును ప్రారంభించారు. దీంతో కొట్టు యజమానితోపాటు ఆయన కుటుంబసభ్యులు నాలపట్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్, ప్రభుశంకర్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**తలకొండపల్లి జనవరి25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడా దుస్తులను పలువురు ముఖ్యఅతిథులు హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలకుంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపిటిసి దసారి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్, పాండు నాయక్, స్థానిక నాయకులు తావూరియా నాయక్ ,గోపి నాయక్, రాజేష్, జగన్ ,లాలు నాయక్, హోమ్లు నాయక్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు సురేష్, స్థానిక సర్పంచ్ అలివేలు, జరియా నాయక్, గ్రామ యువకులు, మహిళాలు, పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామానికి చెందిన మల్లెముగ్గల లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇమ్రాన్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటు తన ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను దహన సంస్కారాలకు అందజేశారు. అదే విధంగా సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి రూ. 2వేలు, సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య 2వేల రూపాయలను సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్ ,ఉప సర్పంచ్ మణికంఠ, కో ఆప్షన్ సభ్యుడు సురేందర్ రెడ్డి, నాయకులు యాదయ్య, బొచ్చుపల్లి రాములు, రమేష్, చంద్రయ్య, అంజి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం

**తలకొండపల్లి జనవరి25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని పురాతన శివాలయం శ్రీరామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణానికి తన వంతు సాయంగా ఎనెట్ల పర్వత్ రెడ్డి 5వేల 116 రూపాయలను వార్డు మెంబర్ శ్రీనుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, భీష్మ చారి, కర్నాకర్ రెడ్డి, రంగారెడ్డి, రమేష్ చారి, మహేష్, శివుడు ప్రవీణ్ చారి, సురేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపిపి అనితవిజయ్

**ఆమనగల్లు, జనవరి25, ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మండల ఎంపిపి అనితవిజయ్ పిలుపునిచ్చారు. వైద్యశిబిరంలో పశువులకు పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు ఆమె వివరించారు. ఆమనగల్లు మండలం శంకర్‌కొండ తండా గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపిపి అనితవిజయ్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆర్. విజయ్‌కుమార్ పశువుల ఆరోగ్య పరిస్థితులను పరీక్షించారు. రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. అలాగే శిబిరంలో ఉచితంగా పునరుత్పత్తి వైద్యం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చిశంకర్, ఉపసర్పంచ్ ప్రశాంతనాయక్, వార్డు సభ్యులు లక్ష్మణ్, పశువైద్య సిబ్బంది మల్లేశ్వరి దేవి, పాలాక్ష, శివలింగం, రమేశ్, ప్రకాష్ పాల్గొన్నారు.



రైతులకు ఉచితంగా మందుల పంపిణి చేస్తున్న ఎంపిపి అనితవిజయ్

## నాగారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**నాగారం జనవరి25,ప్రభాతవార్త :**
నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఆజాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ దినోత్సవం సందర్భంగా నాయకులు అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ...ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా తన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని గుర్తు చేశారు. ఓటు హక్కు ప్రజల పాలిట వజ్రాయుధమని దానిని తమ అభివృద్ధి కొరకు వినియోగించుకోవాలని తెలియజేశారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది, నాగారం పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేత

**యాచారం, జనవరి 25 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన పంది రాములు తల్లి నర్సమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి బుధవారం నర్సమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రమేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె. రాందాస్, బుగ్గ రాములు, యాదయ్య, మహేష్, ప్రభాకర్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న వారికి బ్యాగులు, బుక్కులు పంపిణీ



**మొయినాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలోగల దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం చిల్కూర్ గ్రామ పరిధిలోని మహిళలకు ఉచ్చింతంగా సెక్యూరిటి ఇన్‌ఫ్రాస్ట్రర్, టైలరింగ్, కంప్యూటర్ కోర్సులు ఉచ్చితంగా శిక్షణ ఇస్తున్నారు, శిక్షణ పోందుతున్న మహిళలకు ఉచ్చితంగా బ్యాగులు, నోట్ బుక్కులు, డ్రెస్ మోటిరియల్, ఆయా కోర్సులకు సంబంధించిన కిట్టును పంపిణిచేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా .ఎ.ఎస్.డబ్లూ.సి.పి హైద్రాబాద్ చైర్‌పర్సన్ లలితా కుమారి హజరయ్యారు, ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆడపిల్లలు స్వతాహజా ఎవరిపై ఆధారపడకుండా వారి కాలపై వారి నిలబడాలని ప్రభుత్వం దుర్గామాయి మహిళాశిశు వికాస కేంద్రం ద్వార మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు, ప్రతి ఒక్క మహిళ ఇక్కడ శిక్షణ పూర్తి అయినతరువాత సమాజంలో గౌరవంగా బ్రతుకాలని అన్నారు, ఆమే చేతులమీదుగా గత నెలలో ప్రారంభించిన కంప్యూటర్, టైలరింగ్, ఇన్‌ఫ్రాస్చర్ కోర్సుల వారికి దాదాపు 60 మందికి ఉచ్చితంగా బ్యాగులు, బుక్కులు, టైలరింగ్‌కు సంబంధిచిన కిట్టును పంపిణి చేశారు, అనంతరం శిక్షణ పోందుతున్న మహిళలు నృత్య ప్రదర్శనలు, పాటల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ శీలాకుమారి ప్రాంగణము నిర్వహన అధికారులు తధితరులు పాల్గోన్నారు,

## ఉప్పరిపల్లి శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



ఉప్పరిపల్లిలో శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త**
ఉప్పరిపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద 133వ బుధవారం సందర్భంగ అన్నదాన కార్యక్రమం జరిగింది. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి నూతన దేవాలయం నిర్మిస్తున్న సందర్భంగ ప్రతి బుధవారం దాతల చేయూతతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుంది. ఈ 133వ బుధవారం రోజున అన్నదాత ఎపి రాష్ట్రంకు చెందిన పొద్దుటూరు వాసులు కడప జిల్లా సనేపల్లి రవిప్రసాద్‌రెడ్డి, శైలజ దంపతులు, వారి కుమారులు సనీత్‌రెడ్డి, వినీత్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దమ్మ గుడిసేవా సమితి వారు వారికి దన్యవాదాలు తెలియజేశారు. శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంకు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన ఓటర్లతో మంత్రి మల్లారెడ్డి ప్రతిజ్ఞ



గుండ్లపోచంపల్లిలో నూతన ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 25. ప్రభాతవార్త ః**
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ఓటరుగా సార్థకత ఏర్పడుతుందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఓటరు దినోత్సవంలో మంత్రి పాల్గొని నూతన ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, సాయిపేట శ్రీనివాస్ యాదవ్, పెంటయ్య, హేమంత్‌రెడ్డి, వీణా సురేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల మాక్ పోల్..ఫలితాల లెక్కింపు




ఎదులాబాద్ జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలో మాక్ పోల్ నిర్వహిస్తున్న విద్యార్థినులు

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ పోల్ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి.సరస్వతీ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు మాక్ పోల్ జరిపారు. ఓటు వేసే విధానం, బ్యాలెట్ల పత్రాలు, అభ్యర్థుల వివరాలు, ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ప్రక్రియను విద్యార్థులతో చేయించారు. నిర్భయంగా నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేయాలని పేర్కొన్నారు.

## నేడు టీపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటన

**-మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్**

**బొంరాస్‌పేట్, జనవరి25, ప్రభాతవార్త ః** తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు (టీపిసిసి) ఎంపి రేవంత్‌రెడ్డి నేడు గురువారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు బొంరాస్‌పేట్ మండలం మదన్‌పల్లి గ్రామానికి వస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీమండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ తెలిపారు. "హాత్ సే హాత్ జోడో అబియాన్" కార్యక్రమంలో భాగంగా మదన్‌పల్లి గ్రామానికి వస్తున్నట్లు అయన తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంకు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. అనంతరం 3గంటలకు దుద్యాల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

**మేడ్చల్, జనవరి 25. ప్రభాతవార్త ః** ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసును వేగంగా దూసుకొచ్చిన లారీ డీ కొనడంతో అతను మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్టేషన్‌లో శ్రీనివాస్ (30) ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం మేడ్చల్ మండలంలోని కండ్లకోయ కూడలి వద్ద 44వ జాతీయ రహదారిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కొంపల్లి నుండి మేడ్చల్ వైపు అతివేగంతో వస్తున్న కంటేనర్ లారీ అదుపు తప్పి అతనిని డీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.




ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి పట్టణంలోని రోడ్లపై ర్యాలీ నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు (ప్రభాతవార్త-ఘట్‌కేసర్)

## ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



**నాగారం జనవరి25,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆలయ 9వ.వార్షికోత్సవ మహోత్సవ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బుధవారం గ్రామ పురహితులు పూజారులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకాలు, కలశ పూజ, చండి హోమం పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

**నేడే మహంకాళి అమ్మవారికి బోనాలు**

గురువారం ఉదయం గ్రామ ప్రజలత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల పండుగ ఉత్సాహ జరుపుకుంటారు. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల యువకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆమనగల్లు సర్కిల్ పోలీసులకు సేవా పతకాలు



సేవా పతకాలు అందుకున్న ఏఎస్ఐలు నిరంజన్, యాదయ్య

**ఆమనగల్లు, జనవరి25, ప్రభాతవార్త:**
ఆమనగల్లు సర్కిల్ పరిధిలోని పలు పోలీస్‌స్టేషన్‌లకు చెందిన పోలీసులకు సేవా పతకాలు లభించాయి. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌లకు చెందిన 7గురు సిబ్బంది సేవా పతకాలకు ఎంపిక కాగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా పతకాలను పొందారు. ఆమనగల్లు పోలీస్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐలు నిరంజన్, యాదయ్య, కానిస్టేబుల్ పర్వతాలు, కడ్తాల పోలీస్‌స్టేషన్ చెందిన హెడ్ కానిస్టేబుల్ గోపాల్, తలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ నర్సింహులుశెట్టి, హెడ్ కానిస్టేబుళ్ళు రవిందర్, విఠలయ్యగౌడ్‌లు పతకాలను అందుకున్నారు. సత్ప్రవర్తనతో పాటు విధి నిర్వహణలో అంకితభావం, ఉత్తమ ప్రతిభలను పరిగణలోకి తీసుకుని గణతంత్ర్య దినోత్సవం పురష్కరించుకుని వీరిని సేవా పతకాలకు ఎంపిక చేశారు. కాగా ఉత్తమ పతకాలు సాధించిన సిబ్బందిని ఆమనగల్లు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జాల ఉపేందర్ మూడు పోలీస్‌స్టేషన్‌ల ఎస్ఐలు సుందరయ్య, హరిశంకర్, వెంకటేశ్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు వెడల్పుకు సహకరించండి

**సర్పంచ్ లలిత జ్యోతయ్య**



**తలకొండపల్లి జనవరి25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 50 ఫీట్ల రోడ్డు నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ తీర్మానం చేసినదని మధ్య నుంచి 25ఫీట్ల రోడ్డు వేయుటకు తీర్మానం చేశామని సర్పంచ్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్డు వెడల్పుపై అన్ని పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నుంచి సూచనలు సలహాలు స్వీకరించారు. రోడ్డు వెడల్పుకు అందరూ సహకరిస్తామని తెలిపారు. రోడ్డుకు ఇండ్లు కోల్పోయిన బాధితులతో అన్ని పార్టీల నాయకులు వారికి నచ్చజెప్పి ఇండ్లు సొంతంగానే కూల్చుకోవాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా వారిని అన్ని పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, ఎంపిటిసి హేమరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు దశరథం, పాండు, విట్టల్, శీను, మార్కెట్ డైరెక్టర్ నూకం శేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రవి గౌడ్, అజీమ్, రవీందర్ ,బోళ్ల యాదగిరి, రోయ్యల యాదయ్య, సుల్తాన్‌పల్లి అలీ, టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలండర్ ఆవిష్కరణ

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 25,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో బుదవారం పీఆర్‌టీయు క్యాలండర్, డైరీలను తహసీల్దారు విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షుడు నర్సింహులు, ఎల్ ఎన్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సునిల్, విల్‌సన్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం వేగవంతం చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 25,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల నర్సరీలలో మొక్కల పెంపకం పనులు వేగవంతం చేయాలని ఏపిఓ ప్రవల్లిక అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని నర్సరీలలో మట్టి ప్యాకెట్లు నింపె పనులు పూర్తి చేసి విత్తనాలు నాటుతున్నట్లు ఆమె తెలిపారు. గ్రామానికి 10వేల మొక్కలు పెంచుతున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు లింగంగౌడ్, లక్ష్మయ్యగౌడ్, అంజనేయులు, సాయి, రాషోద్దిన్, హన్మంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఓ ప్రవల్లిక

